దాహార్తిని తీరుస్తున్న చలివేంద్రాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతా యని పోతురాజు సాహిత్య సేవా సంస్థ అధ్యక్షుడు సుభాష్ బాబు, మాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకేష్ అన్నారు. సిద్ధపటంలోని ఆంజనేయ స్వామి గుడి సమీపంలో దేవయాని స్విమ్మింగ్ పూల్ వద్ద అంబేద్కర్ జయంతినిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రిగారైన సాహిత్య పిపాసి పోతురాజు వెంకటసుబ్బన్న జ్ఞాపకార్థం తాము సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అందులో భాగంగా జులై ఒకటో తేదీన పలువురు పేద విద్యార్థులు, వివిధ అంశాల్లో పేరెన్నిక గన్నవారిని సత్కరించి బహుమతులు ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ సమైక్య ప్రతినిధులు దారా చంద్రఓబులయ్య, పెయ్యల ఇరగయ్య, తాతం. రత్నం, ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బయ్య, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని అగ్నిమా పక శాఖ ఆధ్వర్యం లో అగ్నిమాపక వారోత్సవాలు శుక్రవారం అగ్నిమాపక అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభోత్స కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కమలాపురం జైలు సూపరిం డెంట్ గంగాధర్ ట్రస్ట్ చైర్మన్ బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్నిమాపక శాఖలో సేవలందించి అమరులైన సిబ్బందికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అంతకుముందే బిఆర్ అంబేద్కర్ 132 జయంతి సంద ర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అగ్ని మాపక శాఖ వివిధ కార్యక్రమాలకు సంభందించిన కరపత్రాలను విడు దల చేయడమైనది. అగ్ని మాపక శాఖ పరికరాలకు సంభందించిన ఎక్సిబిషన్ స్టాల్‌ను ముఖ్య అతిథులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

విశాలాంధ్ర-వేముల: వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేల్పులలో ఫ్రైడే-డ్రైడే సందర్భంగా సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటి తొట్టెలలో అబేట్ పిచికారీ చేసి, మలేరియా. డెంగ్యూ వ్యాదుల కొరకు అవగాహనా కల్పించారు. సబ్-యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ప్రతి ఒక్కరూ దోమకాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాల న్నారు. జ్వరాలు వచ్చినట్లయితే వెంటనే రక్త పరీక్షలు చేయించు కోవాలన్నారు. దోమకాటు వలన మలేరియా,డెంగ్యూ వ్యాధులు వస్తాయి కాబట్టి దోమ కాటుకు గురి కాకుండా దోమతెరలు వాడాలన్నారు. డెంగ్యూ లక్షణాలు ఉన్నట్లు అయితే పులివెందుల ఏరియా హాస్పిటల్ లో రక్తపరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తరువాత మందులు వాడాలని సిద్దయ్య తెలిపారు. కార్యక్రమములో సి. హెచ్.ఓ వీణా కుమారి ఆరోగ్య కార్యకర్తలు భాస్కర్. నాగేశ్వరీ ఆశా కార్యకర్తలు శాంతి. లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నరేంద్ర మోడీనీ గద్దె దించుదాం

విశాలాంధ్ర - కమలాపురం : అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి కమలాపురంలో పూలమాలవేసిన అనంతరం సిపిఐ ప్రచార బేరి ప్రారంభం దేశంలో అధికారం చాలా ఇస్తున్న నరేంద్ర మోడీ సర్కార్ను గద్దె దించి దేశాన్ని కాపాడుతామని.. కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ దేశ సంపదను దోచుకుంటున్నారని జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్ అన్నారు.. దేశవ్యాప్తంగా ప్రచారబేరిలో భాగంగా కమలాపురం మూడు రోడ్ల సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ప్రచార బేరి కార్యక్రమం ప్రారంభించి కరపత్రాలు పంచతు ప్రచారం నిర్వహించారు.. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేస్తూ రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని కులుస్తామని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య మండల కార్యదర్శి నాగేశ్వరరావు పెల్లిమరి మండల కార్యదర్శి వెంకటరమణ చింతకొమ్మదీన్నే మండల కార్యదర్శి నానేపాటి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు అమ్ములు ,అనిత, శాంతమ్మ, అనసూయ డీడీకేఎస్ నాయకులు గంగయ్య సుబ్బయ్య వెంకటేష్, సిపిఐ ఏరియా సమితి సభ్యులు పల్ల గంగరాజు పాల్గొన్నారు.

పన్నెండవ పీఆర్సీ కమిటీ వేయాలి:ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు అమలు చేయాల్సిన పన్నెండవ పీఆర్సీ గడువు సమీపిస్తున్నందున వెంటనే కమిటీ వేయాలని ఎస్టీయు జిల్లాశాఖ అధ్యక్షుడు పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం కడపలోని వివిఆర్ ఎస్టీయు భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన తదనంతరం జరిగిన సమావేశంలో రమణారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాలపై సమీక్షించి, తదనుగుణంగా ఐదు సంవత్సరాలకు ఒకసారి పీఆర్సీ అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. జూన్ 2023తో అంటే కేవలం రెండున్నర నెలల్లోనే పదకొండవ పీఆర్సీ కాల పరిమితి ముగుస్తున్నందున,వెంటనే పన్నెండవ పీఆర్సీ కమిటీ వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమిటీ ప్రతిపాదనలు పరిగణనలోనికి తీసుకొనకుండా, అసలు బహిర్గతం చేయకుండా, ప్రభుత్వం ఏకపక్షంగా పదకొండవ పీఆర్సీని ప్రకటించిన కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర నష్టపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వారంలోపే సిపియస్ ను రద్దు చేస్తామని చెప్పి, నాలుగు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ, హామీ ఇచ్చిన మన ప్రభుత్వం మాత్రం సిపియస్ విషయంలో అనుసరిస్తున్న సాగదీద ధోరణి మానుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బకాయిలుగా ఉన్న పదకొం డవ పీఆర్సీ బకాయిలు మరియు డిఎ బకాయిలు చెల్లించడంతో పాటు, వెంటనే డి.ఎ లు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకులు కె.సురేష్ బాబు, శంకరయ్య, హైదర్ వలి, ఖదీర్ భాష, రెడ్డన్న, మండలాల బాధ్యులు రామ్మోహన్, నందగోపాల్ రెడ్డి, తులసీధర్, మస్తాన్, వెంకట సుబ్బయ్య, కరీముల్లా, సాంబశివారెడ్డి, రాజేంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నగర కాంగ్రెస్ కమిటీ అధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప జిల్లా కడప నగరం కొత్త బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు వై.విష్ణు ప్రీతం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని,తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి భారతీయ సమాజంలో గల సామాజిక అసమానతల కోసం నిరంతరం పోరాడిన ఒక గొప్ప జాతీయవాది అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ల బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉప అధ్యక్షులు వెన్నపూస మధు రెడ్డి, ఆర్టిఐ రాష్ట్ర చైర్మన్ లక్షుమయ్య, యూత్ కాంగ్రెస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుశీల్ కుమార్, మహిళ విభాగం కొమ్మలపాటి లావణ్య, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, జిల్లా కార్యదర్శి, గంగాధర్, కమలాపురం నియోజక వర్గం , ఓబులేసు, రాష్ట్ర బీసీ కో ఆర్డినర్ చేపల శ్రీను వాసులు, బీసీ విభాగం వేణు గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రం లోని స్థానిక అగ్ని మాపక కార్యాలయంలో శుక్రవారం ఉదయం అగ్ని మాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహా రెడ్డి గారు , నలంద పాఠశాల కరస్పాండెంట్ మానవతా చైర్మన్ - బాలసుబ్రహ్మ ణ్యం గారు , మాజీ ఎంపిటిసి చంద్రాయుడు గారు, హెచ్.పి. గ్యాస్ మేనేజర్ మనోహర్ రెడ్డి గారు పాల్గొన్నారు. వారోత్సవాల ప్రారంభానికి విచ్చేసిన అతిథులను అగ్నిమాపక స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బాల హుసేనయ్య గారు , ఫైర్ సిబ్బంది ఘనంగా దుస్సాలువలు , గజ మాలలతో సత్కరించారు. అనంతరం అనంతరం గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహా రెడ్డి మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది తక్కువగా ఉన్నప్పటికీ, ఏదైనా ప్రమాదం జరిగిందని తెలిసినవెంటనే వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రమాదం జరగకుండా ఆపతున్నార నడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. నలంద స్కూల్ కారెస్పాండెంట్ బాలసుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ గత దశాబ్దాలతో పోలిస్తే ఇప్పుడు ప్రమాదాలను నివారించడంలో అగ్నిమాపక సిబ్బంది ఎనలేని కృషి చేస్తున్నం దుకు వారికి కృతజ్ఞతతో ఉండాలన్నారు. స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బాల హుసేనయ్య మాట్లాడుతూ నేను జాయిన్ అయి గడిచిన మూడు నెలల కాలంలో దాదాపు 60 ప్రమాదాలు జరిగాయి.వాటిని పెద్ద ప్రమాదాలు జరగకుండా నివారించమన్నారు. చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు , లైటర్లు ,అందుబాటులో లేకుండా చూడాలి. ఎల్.పి.జి. వాడకం పూర్తి అయిన వెంటనే రేగులేటర్ వాల్వ్ ను ఆపివేయాలి. పల్లెల్లో ప్రమాదాన్ని నివారించేందుకు వెళ్లిన అగ్నిమాపక సిబ్బందికి రైతులు నీటి సౌకర్యానికి సహకరించాలని కోరారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ కు పూలమాల వేసి నివాళులు అర్పించి , అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది శివయ్య , వేణు , అగ్నిమాపక సిబ్బంది రామయ్య , కృష్ణమూర్తి , సుదర్శన్ రెడ్డి , నాగేశ్వర్ , సునీల్ నాయక్ ,చంద్ర శేఖర్ , సాయిబాబా , ఆనంద్ ,రాజశేఖర్ శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం వీరన్న గట్టుపల్లి గ్రామంలో శుక్రవారం రోజు గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి మహిళలు ఘన స్వాగతం పలికారు. హారతులు పట్టారు. అనంతరం ఆయన గ్రామ సమస్యలపై ఆరాతీశారు. ప్రతి సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆయన గ్రామస్థులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - వల్లూరు : డాక్టర్ అంబేద్కర్ 132 జయంతి సంద ర్భంగా వల్లూరు హరి జనవాడ నందు పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం వల్లూరు నందు డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూసిపాటి బాలచంద్ర, బి కిషోర్ కుమార్, బి.కరుణాకర్ ,సి.చిట్టిబాబు ,బి.కరుణాకర్ ,పి.ప్రసాద్, ఎం .విజయ్, డి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం చేసే విధానాలను తిప్పికొట్టి, ప్రియంబుల్‌ను కాపాడుకుంటామని అంబేద్కర్ జయంతి సంధర్భంగా నివాళులు తెలుపుతూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బి.రామయ్య అన్నారు. పార్లమెంట్‌లో మందబలం ఉందని ఎటువంటి చర్చలు జరపకుండానే బీజేపీ మూజువాణితో ఏకగ్రీవం గా ఆమోదం తెలుపుతూ వినాశకర విధానాలను దేశ ప్రజలపై రుద్దుతున్నారన్నారు. వీటిని కమ్యూనిస్టులుగా ప్రజాక్షేత్రంలో తిప్పి కొడతామన్నారు. రాష్ట్రంలోను దళిత మేధావి వర్గంపై దాడులు, హత్యలు పెట్రేగిపోతున్నాయన్నారు. డాక్టర్ సీ అచ్చెన్న గారిని, డాక్టర్ సుధాకర్ గారిని ఇలాగే చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు, సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, సీపీఐ ఏరియా కార్యదర్శి పి.సుబ్బరాయుడు, శివారెడ్డి, చంద్రశేఖర్, ఏఐటీయూసీ పట్టణ నాయకులు దేవరశెట్టి నరసింహా, యేసోబు, లక్ష్మినారాయణ, ఏఐవైఎఫ్ నాయకులు సురేష్, సందీఫ్, మహిళా సమాఖ్య ప్రమీళ, సీపీఎం పట్టణ కమిటి సభ్యులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ ఆసుపత్రికి ఐసీయూ బెడ్డు విరాళం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి కమ్యూనిటీ ఆసుపత్రికి లక్కిరెడ్డిపల్లికి చెందిన షేక్ అహ్మద్ భాషా జ్ఞాపకార్థం ఆయన భార్య కుమారులు జమాల్ అహ్మద్ లు శుక్రవారం 30 వేల రూపాయలు విలువచేసే బెడ్డును వారు విరాళంగా ఆసుపత్ర ఆస్పత్రి సూపర్నెంటెండ్ ఇంచార్జి శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి ఆసుపత్రిలో ఐసీయూ లో ఉన్న రోగులకు నాణ్యమైన బెడ్డును అందించామని జమాల్ అహమ్మద్ అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ధరణి కుమార్,ఎల్ టి ప్రసాద్ పాల్గొన్నారు.

పెరిగిన ధరలతో ప్రజలకు ఇబ్బందులు: టీడీటీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు పెరగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మోడంపల్లె జెండా చెట్టు వీధిలో 50వ రోజు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ఈ సంధర్బంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. పెరిగిన నిత్యావసరల ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడును గెలిపించాలని కోరారు. ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అవినీతి పెరిగి పోయిందని అన్నారు. ఆంధ్రప్రదేష్ అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబుతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యనారాయణ రెడ్డి, మునిశేఖర్, షబ్బీర్, అమీర్, పవన్, అభిలాష్, కడప జిల్లా అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, 14వ వార్డు మస్తాన్ గోలే, 17వ వార్డు బాబయ్య, ఇర్ఫాన్, శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలనకు జనం జేజేలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సీఎం జగన్ మోహన్ రెడ్డి పాల నకు జనం జేజేలు పలుకుతున్నారని 13వ వార్డు కౌన్సిలర్ ఎస్.ఇర్ఫాన్ పేర్కొన్నారు. పట్టణంలోని 13వ వార్డులో జగనన్నే మా భవిశ్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఇర్ఫాన్ చేపట్టారు. ఇంటింటికి తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాలను తెలియజేస్తూ జగనన్న పాలనకు మద్దతు తెలియజేసేం దుకు ఆ కుటుంబం అనుమతితో వైకాపా ప్రభుత్వం ప్రవేశఫెట్టిన ఫోన్‌నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం జరిగిందని ఇర్ఫాన్ తెలిపారు.

'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

మునిసిపాలిటీగా మార్చి పన్నుల భారం మోపారు- యర్రగుంట్లకు మాజీ మంత్రి ఆది చేసింది శూన్యం

సమన్వయంతో మెరుగైన ఫలితాలు: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జగనన్నే మా భవిష్యత్..మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా భావించిన నేపథ్యంలో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు సమన్వయం తో పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఉద్ఘాటించారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణంలోసదరు సభ్యులతో కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. పురపాలిక పరిధిలోని 180 మంది వాలంటీర్లకు గాను కేవలం వంద మంది మాత్రమే హాజరుకావడం పట్ల ఆయన ఒకింత అసహనం, ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాగైతే కార్యక్రమం ఎలా విజయవంతం అవుతుందని ప్రశ్నించారు. తానుకూడా సామాన్య కార్యకర్తనేనని, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తే తనపై కూడా వేటు పడే ప్రమాదం ఉందని గుర్తుచేస్తూ అలసత్వం ప్రదర్శిస్తున్న వాలంటీర్లపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్ర మ తీరుతెన్నులను తాడేపల్లిలోని పార్టీ వ్యవస్థ పర్యవేక్షిస్తోందన్నారు. నియోజకవర్గంలోని మిగతా మండలాల కన్నా ఎర్రగుంట్ల మండలం వెనుకంజలో ఉండడం బాధ కలిగిస్తోందన్నారు. సొంత మండలంలోనే ఈ తీరు కనిపిస్తుండడం ఇక్కడి పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ సొంత మండలమైన పులివెందులలో 2019 ఎన్నికల్లో 21వెయ్యి ఓట్లు మెజారిటీ రాగా ఎర్రగుంట్ల మండలంలో 19 వేలు మెజారిటీ వచ్చి జిల్లాలో వైకాపాకు రెండవస్థానంలో నిలిచామని గుర్తుచేశారు. వైఎస్ కుటుంబం పట్ల ఈ మండలంలో ఆదరణ అధికంగా ఉన్న నేపథ్యంలో తమతో పాటు ప్రతి ఒక్కరు కలిసికట్టుగా కృషి చేస్తేనే ఫలితం ఉంటుందన్నారు.

మాజీ మంత్రి ఆది చేసింది శూన్యం: ఎర్రగుంట్ల గ్రామ పంచాయతీని పురపాలికగా మార్పు చేసి ప్రజలపై అదనపు పన్నుల భారాన్ని మోపిన ఘనత మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. అప్పట్లో తాము ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించామన్నారు. అయినప్పటికీ రాచరిక పోకడలో ఆదినారాయణరెడ్డి వ్యవహరించి నష్టం కలిగించారన్నారు. ఫలితంగా ఒక్కో కుటుంబానికి రూ.7వేల నుండి రూ.10వేల వరకు అదనపు భారం పడిందన్నారు. ఫ్యాక్షన్ నేపథ్యం కలిగిన ఆదినారాయణరెడ్డి అదే తరహాలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అప్పట్లో మంత్రిగా ఉండి ఎర్రగుంట్ల అభివృద్ధికి ఏమి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తన హయాంలోనే అభివృద్ధి సాధ్యమైందని ఆయన చెప్పుకొచ్చారు. ప్రభుత్వ పరంగా ప్రతిష్ట వ్యవస్థ కలిగిన యంత్రాంగం ప్రస్తుత వైసీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు గత ప్రభుత్వ హయాంలో వారు విస్మరించిన వాగ్దానాలను కూడా తెలియజే యాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ చైర్మన్ జక్కు చెన్నకృష్ణారెడ్డి, సున్నపురాళ్లపల్లె సహకార పరపతి సంఘం అధ్యక్షులు ఆర్.ప్రతాప్‌రెడ్డి,పార్టీ మండల ఇన్‌చార్జి మూలె సురేంద్రారెడ్డితో పాటు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-పులివెందుల: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పలువరు వక్తలు కొనియాడారు. పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర, ఆయన దేశానికి అందించిన సేవలను వక్తలు విశదీకరించారు.

మార్కెట్‌యార్డు ఆవరణంలో: స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో చైర్మన్ గోటూరు చిన్నప్ప ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చిన్నప్ప మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దళితులపై జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకించి సమాజంలో దళితులకు సముచితమైన స్థానం కల్పించడంలో ప్రముఖ పాత్ర పోషించారని కొనియాడారు, కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, సూరి, బోనం గంగాధర్, హరి, సుదికర్, సూర్యనారాయణ, రామ ఆంజనేయులు, బాలయ్య, జోసఫ్, గంగయ్య, బాల అంకన్న, బ్రహ్మయ్య, బాలు, మనోహర్, హనుమ కుమార్, అంజి, రామసుబ్బయ్య, నక్క నాగ రాజు, కగేశ్వర్, గంగరాజు, గంగులయ్య, రామమూర్తి, బ్రహ్మయ్య, గంగన్న, నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

జెఎన్‌టియు కళాశాలలో: స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపల్ వసుంధర ఆధ్వర్యంలో భీమ్ రావ్ అంబేద్కర్ జయంతి వేడుక లు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైస్ ప్రిన్సి పాల్ ప్రొఫెసర్ ఆర్.రమ ణారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచిం చిన కమిటీకి నాయకత్వం వహించిన ఘనత అంబేద్కర్ సొంతం. ఆయన జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకం అన్నారు.

ఆహార విజ్ఞానశాస్త్ర కళాశాలలో: స్థానిక ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డా.ఎమ్.ఎస్. బేగ్ బిఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బేగ్ మాట్లా డుతూ అంబేద్కర్ వివక్షల ను ఎదుర్కోని అనేక అవమానాలను తట్టుకొని ఎలా పట్టుదలతో ఉన్నత విద్యావంతులు అయ్యారన్నారు. విద్యార్థులను కూడా అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా న్యాయవారులు కిషోర్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, అధ్యాపకులు రాజేష్, సాయిశ్రీనివాస్, రాజశేఖర్, రామిరెడ్డి, పావనదీప్తి సిబ్బంది పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

వీరనాయణస్వామి ఆశ్రమంలో: స్థానిక వీర నారాయణ స్వామి అందులో ఆశ్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆశ్రమవాసులకు నిత్యావసరాలను అందజేశారు. కార్యక్రమంలో మైలవరం మండలం వేపరాల వీఆర్వో రామాంజనేయులు, సామాజిక కార్యకర్త కొత్తపల్లి మహేష్, పూజారి విగ్నేష్ ఈశ్వర్ తొండూరు మండల సామాజిక కార్యకర్త గంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఇలాంటి మరెన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించాలని వీఆర్వో రామాంజనేయులు కోరారు.

దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో: పులివెందుల పట్టణంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె.మురళి ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా పాత బస్టాండు కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మురళీ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి బి.వెంకట్ రాములుచ కె. బాబు సభ్యులు లక్ష్మీనారాయణ. ప్రసాద్. వేణుగోపాల్. రామాంజులు. తదితరులు పాల్గొన్నారు

తొండూరులో: తొండూరులో డిస్ట్రిక్ విజిలెన్సు మానిటరింగ్ కమిటీ సభ్యులు పైడిపల్లి కిశోర్ ఆధ్వర్యం లో శుక్రవారం భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలామాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్ర, దేశానికి అందించిన సేవలను కిశోర్ కొనియాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, సామాజిక కార్యకర్తల గంగయ్య, రామసుబ్బయ్య, రవి, బాషా తదితరులు పాల్గొన్నారు.

వేములలో: మండలంలోని వేల్పుల సచివాలయంసముదాయంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో లింగాల రామలింగారెడ్డి గారు (వేల్పుల రాము) మాజీ జెడ్పిటిసి మొరం రెడ్డి రాజా రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్ రెడ్డి, సర్పంచు నిర్మల ఎంపీటీసీ బాబ్జాన్, గ్రంథాలయ అధికారి గంగాధర్ యాదవ్ పంచాయతీ సెక్రెటరీ అల్లూరయ్య, వాలంటీర్లు కన్వీనర్లు గృహసారథులు పాల్గొన్నారు.

వేంపల్లెలో: వేంపల్లె కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, బద్రి, రాఘవయ్య, రామయ్య పాల్గొన్నారు.

చైతన్య పాఠశాలలో: స్థానిక శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీ బి.చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆధునిక భారతదేశం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఆర్థికవేత్తగా అణగారిన వర్గాల వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయుడని ఆయన తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొని నివాళులు అర్పించారు.

పోరుమామిళ్ళలో : అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని వెంగమాంబ ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ గుర్రం పుల్లప నాయుడు ఆధ్వర్యం లో అంబేద్కర్‌కు ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ముమ్మడిరెడ్డి, నాగలింగేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపల్ గుర్రం దిలీప్ కుమార్,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

పార్టీ కోసం అంకితభావంతో పనిచేయండి: బత్యాల

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలో శ్రీ సాయి భారతి హై స్కూల్ లో ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి అధ్యక్షతన రాజంపేట నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ప్రతి ఒక్కరూ అంకిత భావంతో అధిష్టానం సూచన మేరకు పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని అధిష్టానం అప్పగించిన పనిని త్వరగా ముగించాలని కార్యకర్త సమావేశంలో బత్యాల చంగల రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు, మోదుగుల నర్సింహులు, రామదాసు, కిరణ్ స్వామి, పిపి రమణ, పుత్తరామచంద్రయ్య, ఎస్వీ రమణ మౌలాలి, వెంకటసుబ్బయ్య, చింత గింజల సుబ్రహ్మణ్యం, రామచంద్రయ్య, షేక్ జిలాని భాష, షేక్ అమానుల్లా తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం: టీడీపీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: వివక్షతకు వ్యతిరే కంగా, అసమాన తలు అంటరానిత నంపై అలుపెర గని పోరాటం చేసిన మహోవ్యక్తి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ ఆశయాలను నెరవేర్చాల్సిన భాత్యత ప్రతి ఒక్కరికి ఉన్నదని టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని మైదుకూరు రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు నేడు పాలకులు సమాన హక్కులు కల్పిస్తున్నారంటే అందుకు ఆదర్శం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అందరూ ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, బండి భాస్కర్‌రెడ్డి, కుతుబుద్దీన్, బాబుల్‌రెడ్డి, ఫిట్టర్ రఫీక్, తాటి శ్రీనివాసులుయాదవ్, దస్తగిరి, కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

98 డీఎస్సీ క్వాలిఫై అభ్యర్థులకు పోస్టింగ్‌లు

విశాలాంధ్ర-కొండాపురం: 98 డీఎస్సీలో క్వాలిఫై అయిన అభ్యర్థుల్లో బి.చంద్ర నారాయణరెడ్డిని దత్తాపురం హరిజన వాడ పాఠశాలకు, రామాంజనేయ రెడ్డిని తాళ్ల ప్రొద్దుటూరు పాఠశాలకు, గోపాల్ రెడ్డిని దొరువుపల్లె పాఠశాలకు కేటాయించినందుకు మండల విద్యాశాఖ అధికారి ఓబులేసు నియామక పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది శివారెడ్డి పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడు బాబయ్య మృతి

విశాలాంధ్ర- వేంపల్లె: మండల పరిధిలోని చింతలమడుగుపల్లె గ్రామంలో కిడ్నీ బాధితుడు బాబయ్య శుక్రవారం మృతి చెందాడు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాబయ్య మెరుగైన వైద్యం కోసం ఇటీవల కడపలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి శుక్రవారం చింతలమడుగుపల్లె వెళ్లి బాబయ్య మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబయ్య కుటుంబాన్ని ఆయన ఓదార్చారు. కాంగ్రెస్ కార్యకర్తగా బాబయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని తులసిరెడ్డి కొనియాడారు. బాబయ్యకు నివా ళులు అర్పించిన వారితో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

విశాలాంధ్ర- పులివెందుల: పులి వెందుల పట్టణం నగరిగుట్ట ప్రాం తంలో ఎస్సీ 1,2 సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలకు విశేష స్పందన లభించింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని స్నేహితఅమృతహస్తం సేవా సమితి ఆధ్వర్యంలో ఈ పోటీ పరీక్షలు నిర్వహించారు. వ్యాసరచనతో పాటు వృక్తత్వం పోటీలను కూడా ఏర్పాటు చేశామని, విజేతలకు బహుమతులను అందజేస్తామని సేవా సమితి అధ్యక్షుడు రాజు ఈ సందర్భంగా వెల్లడించారు.

16న గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్ష

విశాలాంధ్ర-వేంపల్లె: ఈ నెల 16వ తేదీ మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో చేరేందుకు ఇటీవల ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని నిర్దేశించిన పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు హాజరు కావాలని కోరారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ప్రవేశ పరీక్షలకు హాజరు అయ్యే విద్యార్థులు హాల్ టికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ప్యాడ్, బ్లూ లేక బ్లాక్ పెన్నులు తీసుకొని 9 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9000205989 సెల్ నంబరును సంప్రదించాలని కోరారు.

ముస్లింలకు ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-లింగాల: లింగాల మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులకు వైసీపీ కడప పార్లమెంటు సెక్రటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మాసం రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు నిర్వహిస్తారన్నారు. మహ్మద్ ప్రవక్త బోధనలను ముస్లిం సోదరులు పాటించడం మంచిదన్నారు. ముస్లిం సోదరులకు ఆయురారోగ్యాలతో పాటు బోగభాగ్యాలను ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

ఇందిరాకాలనీలో అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప రూరల్ : యర్ర గుంట్ల మండలం చిలం కూరు గ్రా మం ఇందిరా కాలనీలో నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమా లలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నవ్యాం ధ్ర ఎంఆర్‌పీఎస్ నాయకులు మాట్లాడుతూ న్యాయ, సామా జిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేమని కొనియాడారు.

పాస్‌పోర్టు పోయినది

కాంబోజి సందీప్ తండ్రి కాంబోజి నాగరాజు డోర్‌నెం. 4-9-186 కడప రోడ్డు, పులివెందుల టౌన్, వైఎస్ఆర్ కడపజిల్లా, ఆంధ్రప్రదేశ్ నాయొక్క పాస్‌పోర్టు నెం. హెచ్0892550 గల పులివెందులలోని పాత బస్టాండు జిరాక్స్ సెంటర్ సమీపంలో పోయినది. కావున నేను 8-04-2023వ తేదీన ఆ చుట్టుప్రక్కల ఏరియాలో వెతికాను. కాని నా పాస్‌పోర్టు కనబడలేదు. ఎవరికైన దొరికన యెడల పై అడ్రస్‌కు అందజేయగలరు. **నా ఫోన్ నెంబరు 7032889949.**

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బడుగు బహీనవర్గాలు అందరూ ఐకమత్యం గా వుండి డా.బి.అర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని వైఎస్ఆర్సిపి జోనల్ ఇంచార్జ్ ఎంకే రత్నకుమారి వైఎస్ ఆర్సిపి నాయకురాలు చైతల్యా లు పిలుపు నిచ్చారు. శుక్రవారం బడుగు బలహీనర్గాల ఆశాజ్యోతి డా.బి.అర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా మాల మహానాడు కడప నగర ఆర్టిసి బస్టాండ్ కూడలి వద్దగల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాలులు అర్పిం చారు. అలాగే బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా వి.యస్.అమీర్‌బాబు టిడిపి నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఒక కారణ జన్ముడు ఈ దేశంలో ఉన్న భయంకరమైన జాతి వివక్షతను, అంటరాని తనాన్ని పారద్రోలిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అని ఆయన రచించిన రాజ్యాంగం ద్వారా పాలేర్లను పాలిం చే పాలకులుగా తీర్చి దిద్దాడన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానపు రెడ్డి శివకోండా రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, నక్కల శివరామ్, కోమ్మలపాటి సుబ్బరాయుడు, జింక శ్రీనివాసులు, నబీకోట్ శ్రీనివాసులు, సుధాకర్ యాదవ్, మేకల వేంకటేష్ యాదవ్, ప్రేమ్ కుమార్, బుర్రి రేడ్యెయ్య యాదవ్, వార్డు ఇన్చార్జులు జనార్ధన్ రెడ్డి, బండి జయశేఖర్, శ్రీనివాసులు, అంజీ, వరదా కిరణ్ రమేష్ బాబు, టిడిపి నగర మహిళ నాయకురాలు మురికినాటి సునీతా, వరదా పార్వతి, పేయ్యల ప్రణవతి, పాల్గొన్నారు.

నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నగరంలోని స్థానిక మాసాపేట నందు నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ కార్యాల యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిమె జయరాజ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహిం చారు. ముందుగా బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షు లు గుడిమె జయరాజ్ మాట్లాడుతూ రాజ్యాంగ పరంగా దళితులకు ఇస్తున్న రిజర్వేషన్లు ఉపయోగిం చుకుని దళితులు ఆర్థిక, సామాజిక అభ్యున్నతి సాధించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో : రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భం గా కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద యూత్ కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్ ఆధ్వర్యం లో యూత్ కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ, నగర ఉపాధ్యక్షుడు రాజేష్, చిన్న, ప్రభు కుమార్, రత్నకుమార్, కరీం భాష, కృష్ణారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర గ్రంథాలయంలో: జిల్లా కేంద్ర గ్రంథాల యంలో భారత రాజ్యాం గ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ బాబాసాహెబ్ అం బేద్కర్ 132 వ జయంతి కార్య క్రమం నిర్వహించా రు. ఈ కార్యక్రమములో మొదట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటంకు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దున్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ అధికారి సుబ్రమణ్యం, శ్రీనివాసులు, మనోహర్ రావు, రామ్ ప్రతాప్, నాగలక్ష్మి, శేకర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు ఆధ్వర్యంలో అంబెద్కర్ జయంతి

విశాలాంధ్ర - మైదుకూరు : దేశ రాజ్యాంగ రచన చేయడం తో పాటు దళిత జాతి అభ్యుదయానికి కృషి చేసిన మహనీయుడు స్వర్గీయ డాక్టర్ బి.ఆర్. అంబె డ్కర్ అని మాల మహానాడు నాయకులు పేర్కొ న్నారు. శుక్రవారం అంబెద్కర్ 132 జయంతి కార్యక్రమంలో భాగంగా మైదుకూరు కడప రోడ్డు లోని అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేకు కట్ చేసి జయంతి వేడుక ను జరిపారు. కార్యక్రమంలో మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు తీట్ల చిట్టిబాబు, గౌరవ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఐతాబాబు, మండల అధ్యక్షుడు కొత్తపల్లె శ్రీనివాసు లు, ఉపాధ్యక్షుడు నాగులారపు చిన్నయ్య, మండల గౌరవ అధ్యక్షుడు పసల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు భూమిరెడ్డి చిన్న మాధవయ్య, నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ గాలితొట్టి వెంకటేశ్వర్లు, సమితి సభ్యులు చెన్నయ్య, భూమిరెడ్డి బుల్లబ్బి, దవనం శ్రీను, కుమార్, సుమంత్, సుధాకర్, దళిత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అగ్ని మాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - మైదుకూరు : మైదు కూరు అగ్నిమాపక కేంద్రం నందు అగ్ని మాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర తమ చేతుల మీదుగా అగ్నిమాపాక వారోత్సవాలు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ సిబ్బంది మరియు వారి యొక్క సర్వీస్సు మెచ్చుకోడం అయినది. ఈ కార్యక్రమంలో చంద్ర చేతుల మీదుగా కరపత్రాలు రిలీజ్ చేయబడినది. వేసవి కాలంలో అగ్ని ప్రమదలగురుంచి పూర్తి అవగాహన ఉండాలని అగ్ని మాపక అధికారి జి.శివప్ప విద్యార్థులకు వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు 101 ను వెంటనే సంప్రదించలని అగ్ని మపక అధికారి తెలిపారు.వారం రోజుల పాటు మైదుకూరు టౌన్ నందు వివిధ కార్యక్రమలు నిర్వహిస్తామని అగ్ని మాపక అధికారులు తెలిపారు. దీంతోపాటు అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాగయ్య, ఏపీ శ్రీనివాసులు మెధ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ ఎస్ విజయభాస్కర్, విద్యార్థులు మరియు అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

విశాలాంధ్ర-కడప రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరిం చుకొని కడప స్థానిక అంబేద్కర్ సర్కిల్లో విగ్ర హానికి దళిత హాక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కానగల మునయ్య అధ్యక్షుడు బందెల ఓబయ్యలు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ఏసురత్నం నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత జాతి దిగ్గజమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తెలుగు నాడు ప్రజా సేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీ భట్ల సత్య సాయినాథ్ శర్మ అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి పునస్కరిం చుకొని శుక్రవారం నగర సమీపంలోని మూడు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్ర హానికి ఆయన పాలాభిషేకం చేసారు. ఆయన వెంట తెలుగు దేశం నాయకు లు నామాల రమేష్ జంగపల్లి జనార్ధన్ రెడ్డి తెలుగుదేశం మంగపట్నం నాగరాజ ఆచారి రాయచోటి సుధాకర్ రాజేంద్ర రెడ్డి శివారెడ్డి నామాల రాజా డి. నవీన్ లేటపల్లి నరసింహులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు అంబేద్కర్

విశాలాంధ్ర - చెన్నూరు : ప్రపంచ మేధావి ఆర్థిక వేత్త స్త్రీవాది భారతదేశ నవనిర్మాత బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంది రెడ్డి శివారెడ్డి, షబ్బీర్ హుస్సేన్, ఆకుల చలపతి, మంజూర్ అహ్మద్, చిన్నయ్య, చెన్నయ్య, రాంప్రసాద్, సుధాకర్ రెడ్డి, గౌస్ పీర్, రామారావు, సుబ్బయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన అంబేద్కర్‌కి ఘన నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి(చిన్న), రఘురామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- కొండాపురం: డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడు కలు సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ముద్దనూరు మండలం మంగపట్నం నందు గల మానసిక వికలాంగుల ఆశ్రమం నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియ జేసి, పండ్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి జయంతు, రైతుసంఘం ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, హ్యూమన్‌రైట్స్ వైస్‌చైర్మెన్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

వడ్డేవారిపల్లిలో జగనన్నే మా నమ్మకం

విశాలాంధ్ర-సిద్దవటం : సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టాలని బొగ్గిడివారి పల్లి సర్పంచ్ చంద్రకళ, ఉప సర్పంచ్ యల్లారెడ్డిలు తెలిపారు. మండలం లోని బొగ్గిడివారిపల్లి పంచాయతీ వడ్డేవారిపల్లి గ్రామంలో ఉప సర్పంచ్ యల్లారెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాలు చడకుండా, మతాలు చూడకుండా, రాజకీయాలకు అతీతంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోనే సంక్షేమ పథకాల డబ్బులు జమ అయ్యేలా చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గిడివారిపల్లి సర్పంచ్ పులి చంద్రకళ, ఎంపిటిసి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయం కన్వీనర్ శోభన్ రెడ్డి, గృహసారధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సంధర్భంగ మఠం ఐదు రోడ్ల కూడలి నందు ప్రభుత్వ కార్యాలయం వద్దకు అక్కడున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన మండల ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డి, సర్పంచ్ రామయ్య, ఏఎస్ఐ మూర్తి, ఎమ్మార్పీఎస్, ఎస్ఎఫ్ఐ నాయకులు, సీపీఐ, సీపీఎం, దళిత సంఘాల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నారా యణ మాదిగ, అధ్యాపకులు ముల్లపాటి చంద్రశేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షులు గండి సునీల్‌కుమార్, సీపీఐ హృధయనాథ్, విలేకరుల సంఘం నాయకులు నారాయణ, వైకాపా పాయకులు జోగయ్య, నాగార్జున నాయుడు, టీడీపీ నాయకులు గంగయ్య, అంబేద్కర్ సాధణ కమిటీ సభ్యులు రవి, బాబు, జయరాం, బాలయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడుని కలిసిన యనమల సుధాకర్

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నా యుడుని విజయవాడ లోని ఆయన స్వగృహం లో పోరుమామిళ్ల మేజ ర్ పంచాయతీ సర్పం చ్, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి యనమల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ భేటీలో బద్వేల్ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని పలు సలహాలు ఇవ్వడం జరిగింది. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్క నాయకులను, కార్యకర్తలను గుర్తించి మన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

అంబేద్కర్ ఆశయాలు టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-బద్వేల్ : భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు చంద్ర బాబు నాయకత్వం లోని తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని బద్వేలు పట్టణ తెదేపా అధ్యక్షులు గుర్రంపాటి వెంగళరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నెల్లూరు రోడ్ లోని ఆయన కాంస్య విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆశయసాధనకు పాటుపడాలి

విశాలాంధ్ర- సిద్ధవటం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పిలుపునిచ్చారు. మండ లంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని రాటాల రామయ్య అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం

ప్రజాధనం లూటీ- అడుగడుగునా జన నీరాజనం- సంక్షేమం పేరుతో దగా: టీడీపీ ఇన్‌చార్జి భూపేష్ ధ్వజం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతూ దౌర్జన్య పాలనపై నిప్పులు చెరుగుతూ ప్రజలకు వెన్నుదన్నుగా నేనున్నానంటూ భరోసా కల్పిస్తూ జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని కర్పుగుంటపల్లె, రంగసాయి పురం గ్రామాల్లో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా భూపేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుగుతున్న నియంత పాలన కారణంగా సామాన్య, మధ్యతరగతి ప్రజల బతుకులు భారంగా మారాయని, ప్రతి రంగంలో పన్నులను పెంచుకుంటూ ప్రజాస్వామ్యస్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరి స్తున్న తీరు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాభి ప్రాయానికి విరుద్ధంగా నియంత పాలనకు పరాకాష్టగా పన్నులు, ఛార్జీల పెంపు ఉందని గుర్తుచేశారు. ప్రభుత్వ ప్రకటనలకు పాలనకు పొంతనే లేకుండా పోయిం దని ధ్వజమెత్తారు. బటన్ నొక్కి రూ.2లక్షల కోట్లు పంచానని చెబుతున్న సీఎం జగన్ తానో రూ.2లక్షల కోట్లు బొక్కారు..ఆయన మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, మరో రూ.2లక్షల కోట్లు కొట్టేయడం వాస్తవం కాదా అంటూ గట్టిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని వదిలించాలన్నా..వచ్చే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ఈ సందర్భంగా భూపేష్ ప్రజలకు పిలుపునిచ్చారు.

గజమాలలతో ఘనస్వాగతం: కర్పుగుంటపల్లె, రంగసాయిపురం గ్రామాల్లో భూపేష్ పర్యటించారు. ఆయా గ్రామాల శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనస్వాగతం పలికారు. గజమాలలతో భూపేష్‌ను సత్కరించారు. అడుగడుగునా యువనేతకు జననీరాజనాలు పలికారు. దారి పొడవునా పూలు చల్లుతూ డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో కార్యకర్తలు, యువకులు, చిన్నారులు జయజయధ్వానాలు పలికారు. మహిళలు ఎక్కడికక్కడ హారతులు పట్టి తిలకం దిద్దారు. భూపేష్ రాకతో శ్రేణుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. ఆద్యంతం కార్యక్రమం ఉల్లాసభరిత వాతావరణంలో కొనసాగింది. భూపేష్ ఆత్మీయ పలకరింపుతో గ్రామస్తులు తడిసిముద్దయ్యారు. ఆయా గ్రామాలకు చెందిన సీనియర్ నేతలు శ్రేణులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, మండల పర్యవేక్షకులు చదిపిరాళ్ల జయరామిరెడ్డి, మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డితో పాటు మహేశ్వర్ రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, సురేష్‌నాయుడు, అనిల్‌కుమార్‌రెడ్డి, రామసుబ్బ నాయుడు, భక్తాంజనేయులు, సురేష్, సుబ్బరాయుడు, పక్కీరయ్య, మునిస్వామి నాయుడు, ప్రతాప్‌రెడ్డి, చిద్విలాస్‌రెడ్డి, వరపుత్రుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర-గాలివీడు: బడుగు బలహీన వర్గాల పాలిట ఆశాజ్యోతి డా.బి ఆర్ అంబేద్కర్ అని మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పులిమి వెంకటరమణ పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని అరవీడు గ్రామంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఫలాలందరికీ చెందాలని,అట్టడుగువర్గాల వారందరూ సామాజికంగా,ఆర్థికంగా ఎదగాలని సంకల్పించిన ఆ మహానుభావుడి అడుగు జాడల్లో నడవడమే ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్,కార్యదర్శి బాబు,మండల ఉపాధ్యక్షులు బుజ్జి,సభ్యులు జయన్న,ఆంజనేయులు,రమేష్ బాబు,చిట్టి,చెన్నకేశవులు,రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు కట్టపై వ్యర్థాల తొలగింపు

విశాలాంధ్ర-గాలివీడు: మండలపరిధి గోరాన్ చెరువు గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై పేరుకుపోయిన వ్యర్థాలను శుక్రవారం పంచాయతీ అధికారులు తొలగించారు.పెద్ద చెరువు కట్టపై గల ప్రధాన రహదారి డంపింగ్ యార్డ్ ను తలపిస్తోందంటూ పత్రికల్లో కథనాలు వెలువడటంతో స్పందించిన పంచాయతీ అధికారులు జేసీబీ యంత్రంతో వ్యర్థాలను తొలగించారు. అయితే ఇప్పటికిప్పుడు తాత్కాలికంగా వ్యర్థాలను తొలగించినా చికెన్ షాపులు,హోటళ్ల నుండి వెలువడిన వ్యర్థాలను పదే పదే పెద్ద చెరువు కట్టపై వేయకుండా వుండేలా హెచ్చరిక బోర్డులు,జరిమాన విధించడం వంటి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.తద్వారా పెద్ద చెరువు కాలుష్యం కాకుండా వుంటుందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-నందలూరు :: అంబేద్కర్ జయంతి సందర్భంగా యూటిఎఫ్ నందలూరు మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్సి ఆవరణంలోని నాగిరెడ్డి పల్లె హై స్కూల్లో శుక్ర వారంనాడు అంబెద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం మండల స్థాయిలో నిర్వహించిన విద్యారంగ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద లూరు మండల ఇంఛార్జి గంగిరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మండలం లో పనిచేస్తున్న నలుగురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు రౌఫ్ బాషా, రమేష్, చంద్ర ఓబుల రెడ్డి, హరినాథ్, కృపా నందం, సుధాకర్, పిచ్చయ్య. రెడ్డన్న. ఆనంద్, యిమాం బాషా, విజయ్ కుమార్ సందాని ఎస్టియు నాయకులు అశోక్ కుమార్, చంద్ర కుమార్, మహేష్, లీలా కృష్ణయ్య, షఫీయుల్ల, నరసింహ పాల్గొన్నారు.

ఏం చేశారని పల్లెల్లోకి వస్తున్నారు

విశాలాంధ్ర -సుండుపల్లె : ఏం మంచి చేశారని పల్లెల్లోకి వస్తున్నారు. ఇంటి ముందర డ్రైనేజ్ సమస్యతో సతమతం అవుతు న్నాము. ఎవరికి చెప్పిన సమస్య మాత్రం పరిష్కరించడం లేదని మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. వైకాపా నాయ కులు ఇంటిముందు స్టిక్కర్లు అంటించే దానికి ఆరాట పడుతున్నట్లు ప్రజా సమస్యల పైన ప్రజాప్రతినిధులు దృష్టి సారిస్తే బాగుంటుందని మహిళ వైకాపా నాయకులు నిలదీశారు. డ్రైలీ సమస్య పరిష్కరించి తరువాత వచ్చి ఇంటికి స్టిక్కర్లు అంటిస్తే బాగుంటుందని అన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటిలోని వస్తువులు దగ్ధం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రమైన లక్కిరెడ్డిపల్లి లోని ఆంధ్ర బ్యాంక్ బజార్ లో రమేష్ ఇంటిలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఫ్రిడ్జ్ , టీవీ , ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ మంటలో ఖాళీ బూడిదయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. రమేష్ కుటుంబ సభ్యులు వేసవి కావడంతో ఇంటి ముందర మంచాలు వేసుకుని నిద్రిస్తుండగా ఒక్కసారిగా ఇంటిలో నుంచి మంటలు రావడంతో నిద్రలో ఉన్న రమేష్ అప్రమత్తమై తన పిల్లలను కాపాడుకున్నాడు. వెంటనే తన భార్య కేకలు వేయగా చుట్టుపక్కల వారు లేచి అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేయగా వారి వెంటనే స్పందించి మంటలను ఆర్పి వేశారు. పాత ఇల్లు దంతెల మిద్దె కావడంతో పైన ఉన్న దంతాలు కూడా మంటల్లో కాలిపోయాయి. కట్టుకున్న బట్టలు తప్ప ఏమి మిగలలేదని బాధితుడు రమేష్ తెలిపారు. సుమారు 3 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. ఎలాగైనా ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

పాస్ పోర్ట్ పోయినది

అన్నమయ్య (జిల్లా), రాజంపేట (టౌన్), రాంనగర్ (స్ట్రీట్), డోర్ నెంబర్ 2/71-E లో నివాసం ఉన్నటువంటి పట్టు పోగుల సూర్యచంద్ర S/o పట్టు పోగుల బాలరామయ్య అయిన నేను రాంనగర్ నుండి రాజంపేటకు పాస్ పోర్ట్ జిరాక్స్ చేసుకునేందుకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా మార్గమధ్యంలో నా ఒరిజినల్ పాస్ పోర్ట్ పోయింది. చుట్టుపక్కల ఎంత వెతికిన నా ఒరిజినల్ పాస్ పోర్ట్ దొరకలేదు.నా పాస్పోర్ట్ నెంబర్: R1866812. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగలరని మనవి. ఫోన్ నెంబర్ 7730078621.

మహిళలకు చీరలు, నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జంజం ఫౌండేషన్ సేవలు అభినందనీయం ఆదర్శనీయ మని వైఎస్ఆర్ సీపీ రాయ చోటి అన్నమయ్య జిల్లా అధ్య క్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు .శుక్రవారం రాయ చోటి పట్టణం బలరామరాజు వీధిలో జంజం ఫౌండేషన్ ఫౌండర్ అత్తర్ జమీల్ ఆధ్వర్యంలో రంజాన్ సందర్భంగా జరిగిన పేద మహిళలకు చీరలు, నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసంలోనూ, ఇతర సమయాలలో కూడా జంజం ఫౌండేషన్ వారు పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీ యమన్నారు. నియోజక వర్గ పరిధిలోని మసీదుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పట్టణంలోని ఈద్గా అభివృద్ధికి,వజూ ఖానా నిర్మాణానికి తమ వంతు అందించామన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో ఐదు పూటల నమాజ్ ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్కరికీ, ప్రజలకు అల్లా ఆశీస్సులు ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, షబ్బీర్,గౌస్ ఖాన్,మూసా,కలకడ మియా పాల్గొన్నారు.

చిట్వేలిలో ఘనంగా అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర-చిట్వేలి : 30 ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి కడప ఆధ్వర్యంలోని చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సిసి ట్రూప్ అధికారి పసుపుల రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎన్సిసి కేడిట్ లచే ఘనంగా అంబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132 జయంతిని పురస్కరించుకొని పాఠశాలలోని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించామన్నారు. తరువాత చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎన్టీఆర్ సర్కిల్ పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ఎన్సిసి విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి చిట్వేలి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుభాష్ చంద్రబోస్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డేవిడ్ ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు యుగంధర్, దుర్గరాజు, చిన్న బాబు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పోలీస్ సిబ్బంది, ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద వున్న అంబేద్కర్ విగ్రహంనికి సిపిఐ మండల నాయకుడు తిప్పన ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని దళిత సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించి సర్కిల్ నుండి హై స్కూల్ వరకు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ప్రత్యేక వాహనంలో పుర వీధుల్లో ఊరేగిస్తు దప్పు వాయిద్యాలతో భాణ సంచా పేల్చుతూ కులుకు భజనలు చెక్క భజనలతో అలరిస్తూ ఘనంగా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర- రామాపురం : బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి,భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి అన్నా రు. రాయచోటి నియోజక వర్గం టీడీపీ ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆదేశానుసారము ఆయన శుక్రవారం మండల కేంద్రమైన రామాపురంలోని ఎం. రమేష్‌రెడ్డి ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రామాపురం మండలం తెలుగు దేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్ నాగేందర్ రెడ్డి, సహదేవరెడ్డి, చాంద్ బాషా, వెంకటరమణ, దర్బార్ శ్రీనివాసులు, నాగేశ్వరావు, బాల రామ్ బసిరెడ్డి రాజారావు, గంప శివయ్య, వల్లపు రామానుజులు, నగేష్ రవి శంకర్ రెడ్డి పెద్దన్నయ్య పాల్గొన్నారు.

రుద్రరాజు నాగరాజు అంత్యక్రియల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలోని సోమల రాజు గారిపల్లెకు చెందిన టిడిపి సుండుపల్లె మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు తండ్రి రుద్రరాజు నాగరాజు గుండెపోటుతో మృతి చెందగా టిడిపి నాయకుల నుండి విషయం తెలుసుకున్న టిడిపి రాజంపేట సీనియర్ నాయకులు, ప్రముఖ విద్యావేత్త చమర్తి జగన్ రాజు శుక్రవారం సోమల రాజుగారిపల్లెకు చేరుకొని నాగరాజు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వీరి వెంట టిడిపి వీరబల్లి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, సుండుపల్లె టిడిపి నాయకులు శివరామ నాయుడు,చంద్రశేఖర్ రాజు,తోపాటు టిడిపి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి: కలెక్టర్

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా బి ఆర్ అంబేద్కర్ అని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీష లు అన్నారు.శుక్రవారం జరిగిన డా బి ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా రాయచోటి పట్టణం మాసాపేట లోని అంబేద్కర్ విగ్రహానికి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను వారు కొనియాడారు. జిల్లా ప్రజలకు అంబేద్కర్ 132 వ జయంతి శుభాకాంక్షలు ను ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషలు తెలిపారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి జాకీర్ హుసేన్,మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్,మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,కౌన్సిలర్లు సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, గౌస్ ఖాన్, షబ్బీర్, అల్తాఫ్,వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జానం రవీంద్ర యాదవ్,వెంకటేసు, అన్నా సలీం, అయ్యవారు రెడ్డి,ఆర్టీ శంకర్,జావీద్,అమీర్ పాల్గొన్నారు.

వాడ వాడల అంబేద్కర్ జయంతి

విశాలాంధ్ర- మదనపల్లి: భారతీయ అంబేద్కర్ సేన పార్టీ మరియు బహుజన ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో స్థానిక న్యూ అంబేద్కర్ సర్కిల్ కాలనీ గేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించారు. మదనపల్లె మండలం, కోళ్ళ బైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెలుగు ప్రత్యేక పాఠ శాల నందు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వెలుగు సిబ్బంది శ్రీమతి విజయ కుమారి నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రిన్సిపాల్ పి. లీనాకు మారి , శ్రీమతి భాగ్యలక్ష్మి చిన్నారులు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ చిత్ర పట్టానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోబహుజన ఉద్యోగస్తులు, భారతీయ అంబేద్కర్ సేన మరియు విసికె పార్టీ నాయకులు పోతబోలు రెడ్డప్ప, లక్ష్మీనారాయణ, ముత్యాల మోహన్, గిన్నెల మనోహర్ రెడ్డి, రవిశంకర్, నర్సి, గంగాధర్, రెడ్డి ప్రసాద్, భార్గవ్, శశి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సాగుతోన్న ఆటవిక పాలన

విశాలాంధ్ర- రామసముద్రం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటవిక పాలన కొన సాగుతోందని మదన పల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ ఆరోపించారు శుక్రవారం అయన రామసముద్రం మండలంలో పర్యటించారు స్థానిక అంబేద్కర్ కూడలిలో రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన జయంతిని ఘనంగా నిర్వహించారు . అందరివాడు భారతదేశానికి ఆదర్శప్రాయనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం ప్రపంచానికే తలమానికమని తెలిపారు. అనంతరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గౌని వారి విజయకుమార్ గౌడ్ ఆధ్వర్యం లో రాగిమాకుల పల్లె మినికి గ్రామపంచాయతీలలో ఇదేం కర్మ రాష్ట్రానికి నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ శ్రీనివాస్ గౌడ్ రాజంపేట పార్లమెంట్ కోశాధికారి సీతప్ప చిన్ను ఎంవి రమణ సుబ్రహ్మణ్యం మినికి పంచాయతీ అధ్యక్షుడు పవన్ కుమార్ రెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఐటీడీపీ శ్రీనాథ్ రెడ్డి అశోక్ అంజప్ప కుమార్ రెడ్డి త్యాగరాజ్ చంద్రప్ప రెడ్డప్ప రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం ప్రచారభేరి ప్రారంభం

విశాలాంధ్ర- మదనపల్లి: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక శ్రామిక వేతిరేక విధానాలు,బిజెపి అప్రజాస్వామిక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ఆర్టిసి బస్టాండ్ అంబేద్కర్ సార్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి ప్రచారభేరిని ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సిపిఎం నాయకులు క్రిష్ణప్ప, శర్మ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజల ప్రయోజనా లను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెడుతూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని,కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలు మూడు కేవలం అధికార దాహంతో బిజెపి ముందు సాగిలబడుతున్నాయే తప్పా రాష్ట్ర ప్రయోజనాలను పట్టించు కోవడం లేదన్నారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలు,ప్రైవేట్ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 14 నుండి 30 తేదివరకు రాజకీయ ప్రచార బెరీ జరుగుతుందని అందులో ప్రజలు ప్రజాస్వామిక వాదులు కలసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె మురళి, సిపిఎం మదనపల్లి పట్టణ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, తిరుమల,రెడ్డి,సూరి, ఓబులేసు, అనసూయ,శోభ పాల్గొన్నారు.

గొప్ప సామాజిక శాస్త్రవేత్త అంబేద్కర్

విశాలాంధ్ర- పీలేరు: ఒక గొప్ప సామాజిక శాస్త్ర వేత్త, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఇంటర్ విద్య శాఖ అర్ ఐ ఓ రమేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రవి ఆధ్వర్యంలోఅంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య భారత తొలి న్యాయశాఖ మంత్రి, రాజనీతిజ్ఞులు, బోధిసత్వ, మహిళలు మరియు కార్మిక హక్కుల ప్రధాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "132వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా చిత్తూరు జూనియర్ లెక్చరర్స్ హేమలత, నాగసురేష్, రాజనాల, వంశీ, కిషోర్ కుమార్, సత్యనారాయణ, తతితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు విడుదల

విశాలాంధ్ర- పీలేరు: భారతదేశం మొత్తం అగ్నిమాపక శాఖ ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారో త్సవాలు జరుగుతున్నాయని పీలేరు అగ్నిమాపక కేంద్రారాధికారి డి.సుబ్బారాజు,తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబాయి ఓడరేవులో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో సుమారు 231 మంది ప్రజలు మరణించారు. అప్పటి నుండి అగ్నిమాపకశాఖ వారు ప్రతి సంవత్సరం వారి జ్ఞాపకార్థం అగ్నిమాపక వారోత్సవాలు ఏప్రిల్ 14 నుండి 20 వరకు జరుపుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా స్మారక దినం పాటిస్తూ దీనికి సంభదించిన కర పత్రాలు మరియు బ్యానర్ ను ఓపెన్ చేసి అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బందికి 2 నిమిషాలు పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటింజడమైనదని అన్నారు. ఈకార్యక్రములో శ్రీ దుర్గ గ్యాస్ ఏజెన్సీ అధినేత బి. అమరేంద్ర నాయక్, పీలేరు అగ్నిమాపక కేంద్రారాధికారి డి.సుబ్బారాజు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం అంబేద్కర్ కాంస్య విగ్రహానికి డిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు మద్దెల వెంకటసుబ్బయ్య,మందపాటి శంకరయ్య, డాక్టర్ వాసుదేవ, దేవరపల్లి మధు,తాడి శిద్దయ్య తదితరులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రభుత్వ వైద్యులు కృష్ణచైతన్య పిలిపించి ఆయన ద్వారా రోగులకు, వైద్య సిబ్బందికి పండ్లు బ్రెడ్ పంచి పెట్టారు. మధ్యాహ్నం పోలీస్ స్టేషన్ పక్కన ఉర్దూ స్కూల్ వద్ద మద్దెల వెంకటసుబ్బయ్య అద్వర్యంలో వందలాది మంది పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి మానవ త్వాన్ని చాటుకున్నారు. డిఎస్ఎస్ రాజంపేట డివిజన్ ఉపాధ్యక్షులు సామాజిక సేవా సంఘం కార్యకర్త మందపాటి శంకరయ్య, డాక్టర్ వాసుదేవ, దేవరపల్లి మధు,రాఘవరాజుపురం రామ్మూర్తి,చౌడవరం భాస్కర, రిటైర్డ్ ఆర్టీసీ కండక్టర్ పెంచలయ్య, భాను ఆర్కెస్ట్రా ఆర్గనైజర్ సింగర్ చాపల తిరుపాలు,ఎంఆర్పిఎస్ తాడి శిద్దయ్య తదితరులు పాల్గొని అమూల్యమైన సేవలు అందించారు.

రాజంపేటలో అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర -రాజంపేట: దేశ నిర్మాణాత్మక దార్శనికుడు డా.బి.ఆర్.అంబేద్కర్ అని మదన గోపాల పురం ఎంపీటీసీ మధుబాబు అన్నారు. శుక్రవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కష్టాలు, అవరోధాలు వ్యక్తి అభివృద్ధికి ఆటంకం కావని ఆయన జీవితాన్ని చూస్తే తెలుసుకోవచ్చు నన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో : ఫట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారి ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్ర మాలు లైన్స్ క్లబ్ గవర్నర్ ఎంజెఎఫ్ రామచంద్ర ప్రకాష్ గుప్త అధికారిక పర్యట న భాగంగా వివిధ రకాల సేవా కార్యక్ర మాలు నిర్వహించా రు. లయ న్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పోతుగుంట రమేస్ నాయుడు ఆర్థిక సహకారంతో కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరిగింది. అలాగే లైన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ఆర్ఎస్ రోడ్డు నందు చలివేంద్ర కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పాత బస్టాండ్లో క్లబ్ సెక్రటరీ దండే రవికుమార్ సహకారంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. అలాగే రీసన్ చైర్మన్ అబ్దుల్లా సహకారంతో పదిమందికి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ రామచంద్ర ప్రకాష్ గుప్తా , లైన్స్ క్లబ్ అధ్యక్షులు వై సుబ్రహ్మణ్యం రాజు. సెక్రటరీ దండే రవికుమార్. జిల్లా చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు లైన్స్ క్లబ్ సభ్యులు శరత్ కుమార్ రాజు. వెంకట సుబ్బయ్య నాయుడు. రామకృష్ణ నాయుడు. శంకర్రాజు. శంకర్ నాయుడు. నాశరుద్దీ న్. రామకృష్ణ నాయుడు. నాగేశ్వర్ చౌదరి. నరసింహ రాజు. డాక్టర్ బాలరాజు. డాక్టర్ నవీన్ ఇతర లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో: పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం బైపాస్ రోడ్డు నందుగల డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా వారు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ. పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు. ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర. బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తోట నగేష్. మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి సుభద్ర. రాజంపేట మండల కార్యదర్శి డాక్టర్ వేణు ప్రసాద్ రాజు. రాజంపేట పట్టణ కార్యదర్శి పి రమణ రవికుమార్. ఎస్టి మోర్చా పట్టణ అధ్యక్షులు వెంకటరమణ పాల్గొన్నారు.

అరుంధతి వాడలో: భారతరత్న అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, రాజంపేట మండలం మన్నూరు అరుంధతి వాడ నందు అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర పొలిటికల్ ఫీడ్బ్యాక్ నెంబర్ సాయి లోకేష్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ రాజు, జిల్లా మహిళా మోర్చా కోశాధికారి సునీత, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుబ్బరాజు, జిల్లా నాయకులు వెంకటరామరాజు, కిసాన్ మోర్చా సుండుపల్లి మండలం ప్రెసిడెంట్ సుబ్బారామరాజు, సుండుపల్లి మండల నాయకులు సత్యం నాయుడు, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బత్తల సుబ్రహ్మణ్యం, చిట్వేలు మండల నాయకులు బాపూజీ, మస్తాన్, శివ,జనసేన నాయకులు గోపాల్,స్థానిక నాయకుడు కృష్ణయ్య,స్థానిక యువకులు,మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో: రాజంపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ ఆర్సిపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కలిసి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నవ భారత వైతాళికుడు విశ్వ విజ్ఞాన మూర్తి ,సామాజిక సమతా స్ఫూర్తి రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెలిగిచర్ల గంగిరెడ్డి, ఎక్స్ ఎస్ పి టి సి రెడ్డయ్య, భాస్కర్, కో ఆప్షన్ సభ్యులు రాము యాదవ్, రాజంపేట గవర్నమెంట్ హాస్పిటల్ డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వర్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు పాలగిరి మల్లికార్జున్ రెడ్డి, ఎన్. బాబు, సత్తుపల్లివెంకి, సాతుపల్లి రేపూరి నరేంద్ర, ఎక్స్ ఎంపీటీసీ ఏలుమూలయ్య, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, రోళ్ళ మడుగు సురేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



జనసేన ఆధ్వర్యంలో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి రాజంపేట జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మలిశెట్టి వెంకట రమణ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత వికాస్ కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన పార్టీ లీగల్ సేల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బరాయుడు, జనసేన నాయకులు వెంకటయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, వీరయ్య ఆచార్య గోపి, వెంకటేశ్వర్లు, నరసింహులు, గోపాల్, తాళ్లపాక శంకరయ్య, దినకర్, జనసేన వీర మహిళలు పోలిశెట్టి రజిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

జెడ్‌పిఛైర్మెన్ అమర్‌నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డిలు హాజరు

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని బస్టాండు కూడలిలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఉమ్మడి కడప జిల్లా జెడ్‌పి ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి, రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లిఖార్జున రెడ్డిలచే ఆవిష్కరించడం జరిగింది. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల చెంతకే ప్రజాసంక్షేమ పథకాలను అందిస్తున్నారని, అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. బడుగు,బలహీన వర్గాల వారు సామాజిక, రాజకీయ, ఆర్థికపరంగా అభివృద్ధి చెందేలా సీఎం జగన్ మోహన్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగానే మంత్రి వర్గంలో బడుగు బలహీన వర్గాలు వారికి పెద్ద పీట వేశారని తెలిపారు. డా.అంబేడ్కర్ గారి ఆలోచన విధానం అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందరూ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భూమన శివశంకర్ రెడ్డి, హేమలత, సయ్యద్ అమీర్, ఖలీం, కాకి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ సేవా సమితి బలోపేతానికి ప్రత్యేక కృషి

అధ్యక్షుడు గొల్లపూడి శివన్నారాయణ చౌదరి

విశాలాంధ్ర -రాజంపేట: రానున్న రోజుల్లో కాకతీయ సేవాసమితి బలోపేతానికి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందని అన్నమయ్య జిల్లా కాకతీయ సేవా సమితి అధ్యక్షుడు గొల్లపూడి శివన్నారాయణ చౌదరి అన్నారు. కువైట్ పర్యటనకు విచ్చేసిన ఆయనను ఎన్ఆర్ఐ టిడిపి నాయకులు, కాకతీయ సేవా సమితి సభ్యులు ఓలేటి రెడ్డయ్య చౌదరి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాకతీయ సేవా సమితి సభ్యులతో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మవారి అభివృద్ధిని మరియు వారి ఐక్యత కోరుకునేది కాకతీయ సేవా సమితి అన్నారు. రానున్న రోజుల్లో కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. కువైట్లో కూడా కాకతీయ సేవాసమితిని బలోపేతం చేస్తామన్నారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా కాకతీయ సేవాసమితి శాశ్వత భవన నిర్మాణం, నిధుల సమీకరణ శాశ్వత సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకంచడం జరుగుతుందన్నారు. ఈ పర్యటనకు విచ్చేసిన ఆయనకు కమ్మ సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, ఓలేటి రెడ్డియ్య చౌదరి, ఎన్నారై టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

16 న రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఈ నెల 16 న ఆదివారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు జరగనుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై శుక్రవారం ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణాన్ని పరిశీలించి, కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లుపై స్థానిక నాయకులతో చర్చించారు. ఇఫ్తార్ విందుకు ముస్లిం సోదరులు అందరూ హాజరు కావాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ఫయాజ్ బాష,ఫయాజుర్ రెహమాన్,మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,జిన్నా షరీఫ్, షబ్బీర్, ఆసీఫ్ అలీఖాన్,ఆసీఫ్ అలీఖాన్, గౌస్ ఖాన్, రియాజుర్ రెహమాన్,అల్తాఫ్, అన్నా సలీం, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, జానం రవీంద్రా యాదవ్, కో ఆప్షన్ ఖాదర్ వలీ , నవాజ్ క్రిష్, కొత్తపల్లె ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు -మా నమ్మకం నువ్వే జగనన్న

విశాలాంధ్ర-రామాపురం : మండలం సుద్దమళ్ళ గ్రామ పరిధిలో యర్రాంరెడ్డిగారి పల్లి, తొట్టివారి పల్లి, దేవాలంపల్లి, బయ్యారడ్డిగారిపల్లి హరిజనవాడ లో మా నమ్మకం నువ్వే జగనన్న - జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి గార్ల ఆదేశాల మేరకు రామాపురం మండల అధ్యక్షులు మరియు మండల వైస్సార్సీపీ కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గడికోట నాగబసిరెడ్డి, గడికోట రాజారెడ్డి, గడికోట గోపాలరెడ్డి, గడికోట మహేశ్వర్ రెడ్డి, గడికోట యోగంజనేయ రెడ్డి,రాజారెడ్డి,చెన్నారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగశేఖర్ రెడ్డి, సర్పంచ్ శంకర్,ఈశ్వర్ రెడ్డి వెంకటరమణా, రామచంద్రయ్య, నాగేశ్వరయ్య,, సురేంద్ర మరియు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు, మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు.

టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షునిగా గడికోట భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర-రామాపురం : తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షునిగా రామాపురం మండలం సరస్వతి పల్లి గ్రామానికి చెందిన గడికోట భాస్కర్ రెడ్డిని నియమిస్తూ శుక్రవారం తెలుగుదేశం అధిష్టానం నుంచి ఉత్తర్వులు అందినట్లు గడిగోట భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ నియామక పత్రాన్ని రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు పొలెట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఒక నియమ నిబద్ధత కలిగిన పార్టీ అని క్రమశిక్షణకు మారుపేరైనటువంటి ఇలాంటి తెలుగుదేశం పార్టీ తాను చేస్తున్న ప్రజాసేవకు ప్రతిఫలంగా రాజంపేట టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం ఆనందంగా ఉందని ఈ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. పార్టీలో కార్యకర్తలు అందరూ అంకితభావంతో క్రమశిక్షణతో పనిచేసి 2024 సంవత్సరంలో జరిగే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర ప్రజల అభివృద్ధికి తోడ్పడేలా సహకరిస్తామని ఆయన అన్నారు. నాకు ఈ పదవి దక్కేటందుకు సహకరించిన రాయచోటి టిడిపి ఇన్చార్జి ఆర్ రమేష్‌రెడ్డికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డికి పార్టీ కార్యకర్తలకు అభిమానులకు స్నేహితులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

సామాజిక ఉద్యమ నిర్మాత అంబేడ్కర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం నందు అంబేడ్కర్ ఫ్లెక్సీ దగ్గర గిరిజన సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేడ్కర్ జయంతి సందర్భంగా టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసిప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసిన గిరిజన సమైక్య సభ్యులు మరియు రక్తదాతలకు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఎంత ఆదర్శప్రాయుడు అంటే నూరు సంవత్సరాల తర్వాత ఆర్థిక అసమానతను తగ్గించి సమాజంలో అందరూ సమానంగా బతకాలని ఆరోజు రాసిన రాజ్యాంగం ఆవిష్కరణ ఫలాలు ఇప్పుడిప్పుడే భారతదేశం ఆవిష్కరించబోతుందని తెలపారు. ఎక్కడో బడుగు బలహీన వర్గాలకు రాజ్యాంగం సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ఎందరో బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నత పదవుల్లో ఉన్నారని తెలిపారు. నిరుద్యోగులకు రాజ్యాంగం బద్ధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని అంటరానితనం రూపుమాపినాడని, ప్రపంచ దేశాల్లో భారతదేశం అగ్రగామిగా నిలవాలని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేశారు.

అంబేడ్కర్ కు ఘన నివాళులు అర్పించిన జడ్పీ ఛైర్మన్

విశాలాంధ్ర -రాజంపేట:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132 వ జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి అంబేడ్కర్ విగ్రహానికి ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ దండు గోపి,రాజంపేట జడ్పిటిసి దాసరి పెంచలయ్య, బొజ్జ పెంచలయ్య, బొలినేని రామ్మోహన్ నాయుడు, లాయర్ నరసింహులు, శంకర్ శెట్టి, చికెన్ శ్రీను, బీసీ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు భాస్కర్ యాదవ్, సురేపల్లి మురళిధర్, మణి, రామ్మోహన్, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో సకల జన సంక్షేమం:శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సీఎం జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాలతో సకల జనుల సంక్షేమం జరుగుతోందని వైఎస్ఆర్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం సి పొలిమేరపల్లె గ్రామంలోని బెస్తపల్లె, కాయల వాండ్లపల్లె, సి పొలిమేరపల్లె లలో జెడ్ పి మాజీ వైస్ ఛైర్మన్ దేవనాథ రెడ్డి తో కలసి ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీకాంత్ రెడ్డి గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. సమస్యలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆంధ్రప్రదేశ్ కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. ఇతర రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయన్నారు. జెడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ దేవనాథ రెడ్డి మాట్లాడుతూ జనరంజకంగా జగన్ పాలన సాగుతోందన్నారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి: సమస్యల పరిష్కారానికి ప్రజలతో శ్రీకాంత్ రెడ్డి మమేకమ య్యారు.ప్రజల సమస్యలను ఓపిగ్గా విని వాటి పరిష్కారానికి మార్గం చూపుతున్నారు.జగనన్న పాలవెల్లువ తో పాలుకు మంచి రేట్లు వచ్చాయంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేసిన పాల రైతులు: జగనన్న పాలవెల్లువ తో పాలుకు మంచి రేట్లు వచ్చాయన్నా అంటూ పాల రైతులు శ్రీకాంత్ రెడ్డి ఎదుట హర్షం వ్యక్తం చేశారు. గతంలో చంద్రబాబు తన హెరిటేజ్ కోసం పాల ధరలు తగ్గించారని, ఇప్పుడు జగనన్న పాలనలో లీటరు పాలకు రూ 35 వస్తోందంటూ రైతులు సంతోషంగా చెప్పారు. అనుక్షణం ప్రజలకోసం సీఎం జగన్ కృషి చేస్తూ,ఎన్నో సంక్షేమ పథకాలును అమలుచేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారంటూ పొలిమేరపల్లె గ్రామ ప్రజలు శ్రీకాంత్ రెడ్డి కి తెలిపారు. బృహత్తర పథకాలును అమలుచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగనన్న కు జేజేలు పలుకుతూ, జగనన్న చల్లంగా ఉండాలంటూ గ్రామ ప్రజలు దీవించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి, దేవనాథ రెడ్డి కి గడప గడప నా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళలు కర్పూర హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లోకేష్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటప్ప నాయుడు వైసీపీ నాయకులు నీరంజన్ రెడ్డి, జేసిబి శేఖర్, మురళి, మండల ఉపాధ్యక్షుడు ఎజాష్ అలీ ఖాన్, కోఆప్షన్ మెంబర్ గౌస్ సాబ్,జిల్లా విజిలేన్స్ కమీటీ మెంబర్ చుక్క అంజనప్ప, సర్పంచులు నజీర్ అహమధు, దామోదర్, జగన్నాథ రెడ్డి, ఎంపీటీసీలు రమేష్,రెడ్డెప్ప, వైయస్సార్ సిపి నాయకులు చంద్ర పాల్ రెడ్డి,శేషా రెడ్డి, అమర కాంత్ రెడ్డి, యర్రమ రెడ్డి, భాస్కర్ నాయుడు, వెంకటేశ్వర్లు, రెడ్డి శేఖర్, నారాయణ, రామమోహన, గురు దేవ, గుర్రయ్య,పవన్ కుమార్, శివయ్య, చిన్నప్ప, రాఘవ,మహియా ఖాన్, రాయుడు, రాజా రెడ్డి, శివా రెడ్డి, రమణ,మల్లికార్జున,సచివాలయ సిబ్బంది, గ్రామ వాలేంటరీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏడీ సెట్ కమిటీ ఛైర్మెన్‌గా బి.ఆంజనేయ ప్రసాద్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బ్యాచిలర్ ఆఫ్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ప్రవేశాలకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఆర్ట్స్ అండ్ డిజైన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏడీ సెట్) -2023 కు కమిటీ ఛైర్మెన్ గా కడప డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజినేయ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు (ఏడీ సెట్) - 2023 కు కమిటీ ఛైర్మెన్ గా నియముతులైనందుకు రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి వైస్ ఛాన్సలర్‌కి అభినందనలు తెలియజేశారు. ఏడీ-సెట్ కన్వీనర్ గా డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి నియమితులైనట్లు తెలిసిందే. ఈ మేరకు గురువారం ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కడప నగరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనుబంధ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్యాచి లర్ ఆఫ్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ లో ఉన్న వివిధ రకాల కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహణకు నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సెట్ కు ఛైర్మన్ గా ఏపీ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య కె. హేమచంద్రారెడ్డి, సెట్ కమిటీ మెంబర్లు ప్రొఫెసర్ వై.నజీర్ అహమ్మద్ (ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి సెక్రటరీ), పి.సంతోష్ కుమార్,(స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విజయవాడ),ప్రొఫెసర్ జి. విశ్వనాధ కుమార్ (ఆర్కిటెక్చర్ విభాగం, ఏయూ విశాఖపట్నం),డా.మృత్యుంజయరావు, (వైవీయూ కడప)డాక్టర్ ఎం.సుధీర్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ప్రత్యేక అధికారి) డాక్టర్ జి.మాధవి(ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత విద్యా మండలి స్పెషల్ ఆఫీసర్)గా వ్యవహరిస్తారు.

ఘనంగా అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైస్సార్సీపీ యస్సి సెల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి సందర్భంగా నగరంలోని అంబేడ్కర్ కూడలిలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం అంజద్ భాష, ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ సురేష్ బాబు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిఅఫ్జల్‌ఖాన్, సికె దీన్నే జడ్పిటిసి నరేన్ రామాంజులరెడ్డి పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. దేశం గర్వించదగ్గ మేథావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్. ఆ మహనీయుడి బాటలో జగన్మోహన్ రెడ్డి నడుస్తూ పేదరిక, సామాజిక న్యాయ సాధికారితలో చారిత్రక అడుగులు వేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుని పోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, సోషల్ వెల్ఫేర్ ఛైర్మన్ సునీల్, సంపత్, చైతల్య, త్యాగరాజు, బాబు, వేణుగోపాల్ నాయక్, శ్యాంసన్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132వ జయంతి పురస్కరించుకొని కడప స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య నగర్‌లో జయంతి ఉత్సవాలను దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బందెల ఓబయ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అంబేడ్కర్ సేవలను కొనియాడు దళితులకు గిరిజనులకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందకపోగా రిజర్వేషన్ కు వ్యతిరేకంగా నల్ల చట్టాలు చేసే ప్రయత్నంలో ప్రభుత్వాలు ఉన్నాయని, దీనికి వ్యతరేకంగా ఉద్యమాలు నిర్మించి ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నిరోషా, సుశీలమ్మ, షాహిన, రామాంజనేయులు, బాల వీరన్న పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -సుండుపల్లె : పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కో ఆప్షన్ మెంబర్ కలీం భాష, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి బెల్లం సంజీవరెడ్డిలు తెలిపారు. శుక్రవారం సుండుపల్లి మండల కేంద్రానికి సమీపంలోని అగ్రహారం ఏటిగడ్డ రాచ పల్లెల్లో వైకాపా నాయకులు ఇంటింటికి జగనన్న నువ్వే మా నమ్మకం స్టిక్కర్లు అతికించే కార్యక్రమంలో పాల్గొన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ఇంటి బయట పోస్టర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు రహీం భాషా, యర్రపు రెడ్డి ఆనంద రెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, బీసీ నాయకుడు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

బిజేపిని ఇంటికి సాగనంపుదాం-దేశాన్ని కాపాడుకుందాం

సీపీఐ-సీపీఎం ప్రచారభేరి జయప్రదం చేద్దాం

విశాలాంధ్ర-పీలేరు:-దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని,ప్రతీ పౌరుడు గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాలని,ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బీజేపీని ఇంటికి సాగనంపి,దేశాన్ని కాపాడుకుందామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, , పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం కేంద్ర బిజేపి వైఫల్యాలపై వామపక్షాల ఆధ్వర్యంలో తలపెట్టిన ప్రచారభేరి కార్యక్రమం సందర్భంగా మొదటిగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, అనంతరం ప్రచారభేరి కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుంచి 30 వరకు సీపీఐ -సీపీఎం ఆధ్వర్యంలో జరిగే ప్రచారభేరి ని జయప్రదం చేయాలని కోరారు.మోడీ -అమిత్ షాల నాయకత్వంలో బిజెపి -ఆర్ ఎస్ ఎస్ కూటమి అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉండవలసిన ప్రజలమధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తోంద న్నారు.మరోవైపు ఆదానీ-అంబానీ లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతోందన్నారు.బిజెపి నిరంకుశ విధానాలను ప్రశ్నించే ప్రతి ఒక్కరినీ బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా అణచివేస్తోం దన్నారు. దేశంలోని అడవులను భూములను విద్యుత్తు ప్రాజెక్టులను గనులను కార్పొరేట్లకు అక్రమంగా కట్టబెడుతోందన్నారు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు పెంచి,ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇంతటి అన్యాయం ద్రోహం చేస్తున్నప్పటికి గట్టిగా నిలదీయలేని దౌర్భాగ్య స్థితిలోకి వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు.ఇటువంటి పరిస్తితుల్లో దేశంలో రాష్ట్రంలో అలుముకుంటున్న చీకట్లనుండి బయటపడటానికి ప్రజానీకమే ఉవ్వెత్తున కదిలి ఉద్యమించాలని,అటువంటి మహోద్యమం నిర్మించడానికి వామపక్ష పార్టీలైన సీపిఐ-సీపీఎం ముందుకొస్తున్నాయని తెలిపారు.జిల్లాలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి మూతపడిన పరిశ్రమలు తెరిపించాలని జిల్లా సమగ్రాభివృద్ధికి పాలకులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు,రైతు సంఘం నాయకులు పరదేశి రెడ్డి, నాగరాజు, సుబ్రహ్మణ్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమృత్ తేజ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమాచార్య ఇంజనీరింగ్ కాలేజీలో నేడు జరగబోయే జాబ్ మేళాను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎర్రపరెడ్డి ఆనంద్ రెడ్డి నియోజకవర్గ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి అధ్వర్యంలో 180 కంపెనీలు సుమారుగా 1000 పైగా ఉద్యోగాలు, అర్హత 10 వ తరగతి నుంచి డిగ్రీ వరకు, జీతం 10,000 నుంచి 50,000 వరకు వాళ్ళ అర్హతను బట్టి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని నిరుద్యోగి యువత రాజంపేట చేరుకునేందుకు ఖచ్చితంగా బస్సు సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అంబేడ్కర్ కు ఘన నివాళులు

విశాలాంధ్ర -రైల్వేకోడూరు:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం చంగల్ రాజు వాక్చర్ల సుబ్బారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు వాక్చర్ల సుబ్బారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి, సీనియర్ నాయకులు శంకర్ రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పిడుగు సురేంద్ర, సుబ్బారావు,గౌరీ కుమార్ తదితరులు అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం నిర్మించి బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందిస్తూ భారత జాతికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు అని కొనియాడారు.

ఉపవాసం ఉన్న వారికి ఉపవాసం తీర్చడం పూర్వజన్మ సుకృతం

రాజంపేట అసెంబ్లీ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాసం ఉన్న వారికి నమాజ్ అనంతరం ఉపవాసం తీర్చడం వెయ్యి జన్మల పుణ్యమని రాజంపేట టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి బత్యాల చెంగల్‌రాయుడు అన్నారు. శుక్రవారం ఒంటిమిట్టలో స్థానిక సాయిభారతి స్కూలులో మైనార్టీ సోదరులకు ఘనంగా ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, మైనార్టీ నాయకుడు డా.జిలానీబాష, లాయర్‌రామదాసు, ఆంజనేయులు రెడ్డి, మైనార్టీ నాయకుడు అమానుల్లా, ఓబినేని సుబ్బమ్మ, చింతగింజల సుబ్రమణ్యం, నామాల వెంకటసుబ్బయ్య, చెంచుగారిపల్లె టీడీపీ నాయకుడు రామకృష్ణారెడ్డి, ఉన్నం కిరణ్‌కుమార్, మోదగల హరి, మామిళ్ల కృష్ణయ్య, మామిళ్ల ఈశ్వరయ్య, పిపి రమణ, నామాల వెంకటసుబ్బయ్య, ఆలూరి వెంకటసుబ్బయ్య, పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక మాసాపేట బ్రిడ్జిపై గల డాక్టర్ భీంరావ్ అంబే ద్కర్ విగ్రహానికి బి.సి జె.ఎ.సి నాయకులు రాయచోటి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.రాంమాంజనేయులు, వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం బి.సి సంఘం సీని యర్ నాయకుడు గంగయ్య భవన నిర్మాణ కార్మికసంఘం నాయకుడు పి.బాలక్రిష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ బడుగు బలహీన తాడిత పీడిత అణగారిన వర్గాల బతుకుల్లో రిజర్వేషన్ల పేరుతో వెలుగులు నింపిన సూర్యుడని గుర్తుచేసు కున్నారు.అందుకే ఆయన్ను ఐక్య రాజ్యసమితి ప్రపంచంలోని అణ గారినవర్గాల ఆత్మగౌరవ చిహ్నంగా ప్రకటించిందన్నారు.ఆయన రూపొందిం చిన భారత రాజ్యాంగం భారతా వనికి దశ,దిశ,నిర్దేశించి సుపరిపాలనకు, దేశ సర్వతోముఖా భివృద్ధికి నిచ్చెనలనేసిందన్నారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ శ్రీనివాసులు రమేష్ నాగరాజు సూరిబాబు పాల్గొన్నారు.

దళితుల మహనీయుడు అంబేడ్కర్

విశాలాంధ్ర -రాజంపేట: దళితుల మహనీయుడు,దేశ నిర్మాణాత్మక దార్శనికుడు డా.బి.ఆర్.అంబేడ్కర్ అని అరవీడు శ్రీనగర్ వాసులు తాళ్లపల్లి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా గాలివీడు మండల కేంద్రంలోని అరవీడులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆదర్శనీయుడని, శీలము, నైతిక విలువలు మానవ జీవితంలో గొప్ప అంశాలని, ప్రతి ఒక్కరూ వాటిని కలిగి ఉండాలని ఆయన ఎల్లప్పుడూ కోరుకునేవారన్నారు. దేశాభివృద్ధిలో ఆయన దార్శనికత ఎనలేనిది అన్నారు. కష్టాలు, అవరోధాలు వ్యక్తి అభివృద్ధికి ఆటంకం కావని ఆయన జీవితాన్ని చూస్తే తెలుసుకోవచ్చు నన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాము, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డిహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో నివాళులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ నాయకత్వంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేడ్కర్ జయంతిని, వర్ధంతిని జరుపుకోవడం అంటే ,ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి, దేశాన్ని ముందుకు నడిపించడానికి ఆయన చేసిన కృషి వర్ణించలేనిదని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సమ సమాజ నిర్మాణం కోసం ఆయన జీవితకాలమంతా కృషి చేశారని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఔన్నత్యాన్ని చాటడానికి ప్రభుత్వాలు ఆయన ఎత్తైన విగ్రహాలను ఏర్పాటు చేయడం కంటే, ఆయన ఆశయ సాధనకు, లక్ష్యసాధనకు అనుగుణంగా పాలనా వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే ప్రభుత్వాలు ఆయన జయంతిని వర్ధంతిని నిర్వహించుకుంటే సార్థకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా కోశాధికారి వందాడి రెడ్డి సుధాకర్, నాయకులు నాగరాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు

బిఎస్‌పి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ 132వ జయంతి ని స్థానిక అంబెద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా జరుపుకోవడం జరిగింది, జిల్లా అధ్యక్షుడు అబ్బవరం యుగంధర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అంబేడ్కర్ జయంతిని, వర్ధంతిని జరుపుకోవడం అంటే ,ఆయన ఆశయాల సాధనకు కృషి చేయడమని అన్నారు. భారత రాజ్యాంగాన్ని రచించి, దేశాన్ని ముందుకు నడిపించడానికి ఆయన చేసిన కృషి వర్ణించలేనిదని అన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడటమే కాకుండా, సమ సమాజ నిర్మాణం కోసం ఆయన జీవితకాలమంతా కృషి చేశారని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఔన్నత్యాన్ని చాటడానికి ప్రభుత్వాలు ఆయన ఎత్తైన విగ్రహాలను ఏర్పాటు చేయడం కంటే, ఆయన ఆశయ సాధనకు, లక్ష్యసాధనకు అనుగుణంగా పాలనా వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. అప్పుడు మాత్రమే ప్రభుత్వాలు ఆయన జయంతిని వర్ధంతిని నిర్వహించుకుంటే సార్థకత ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు అబ్బవరం శ్రీనివాసులు, అసెంబ్లీ కన్వీనర్ నిరంజన్, చాట్ల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నువ్వే మా నమ్మకం జగన్

విశాలాంధ్ర సుండుపల్లె : నువ్వే మా నమ్మకం జగన్ అనే కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్ రెహమాన్ ఖాన్ శుక్రవారం సుండుపల్లి మండల కేంద్రంలో ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి నువ్వే మా నమ్మకం జగన్ అనే స్టిక్కర్లను అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరో మారు అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె ఎంపీటీసీ నసీమా భాను పాల్గొన్నారు.